Guest Lecture on

“Latest Trends in Logistics & Supply Chain Management”

Organized by: Department of Logistics

22nd June, 2019




The Department of Logistics had organized a Guest Lecture on **“Latest trends in Logistics & Supply Chain Management”** on **22nd June, 2019.** Mr. T. Nagasai, Industrial Expert from Navata Road Transport, Vijayawada was the speaker. It was an eye opener into the students, it helped them to get an insight on 0Supply Chain Management Operations. He enlightened the students on the increasing demand for qualified logistics professionals in domestic and international markets.

He also focused on the operations of data mining and use of MS Excel for data analysis. He spoke on the various techniques of Supply Chain Management, such as 1PL, 2PL, 3PL and 4PL, Vendor Management and inventory management with ample illustrations.

He insisted on the importance of operations management, business analytics and its influence on supply chain management process of business firms. The session began with a welcome note by one of our students, Anuhya. The entire programme was co-ordinated by Mr. P. Muralidhar, I/c, Dept. of Logistics.

# NEWSPAPER CLIPPINGS

## లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు



విజయవాడ పశ్చిమ, జూన్ 22: లాజిస్టిక్స్ రంగంలో విస్తృత అవకాశాలు లభించనున్నాయని నవత రోడ్డు ట్రాన్స్ పోర్ట్ జనరల్ మేనేజర్ టీ నాగసాయి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల లాజిస్టిక్స్ విభాం ఆధ్వర్యంలో 'లాజిస్టిక్స్ ట్రెండ్స్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్' అంశంపై సదస్సును శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నాగసాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న రంగాల్లో లాజిస్టిక్స్ ఒకటన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణ, అభివృద్ధి అంశాల్లో లాజిస్టిక్స్ ప్రధానమైన అంశంగా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లాజిస్టిక్స్ రంగంలో అవకాశాలు విస్తృతమవుతున్నాయన్నారు. ఈ రంగంపై విద్యార్థులు పట్టు సాధించటం ద్వారా మరింత అవకాశాలను అందిపుచ్చుకోవటానికి అవకాశముంటుందన్నారు. ఆ క్రమంలో లాజిస్టిక్స్‌పై కోర్సులను చేయటం ద్వారా అర్హతలను పెంపొందించుకోవటానికి అవకాశముందన్నారు. విభాగ ఇన్‌చార్జి పీ మురళీధర్ మాట్లాడుతూ మారుతున్న మార్కెట్ అవసరాల నేపథ్యంలో లాజిస్టిక్స్ పాత్ర చాలా ముఖ్యమైనదిగా మారిందన్నారు. ఆ క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా లాజిస్టిక్స్‌కు చాలా ముఖ్యమైన పాత్రను గుర్తించటమే కాకుండా దానిలోని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా పలు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కోర్సులను రూపొందించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బీ మనోహర్‌బాబు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**Andhra Bhoomi**

## లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న నాగసాయి

వన్‌టౌన్, జూన్ 22 : లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ టి. నాగసాయి అన్నారు. శనివారం కొత్తపేటలోని కేబీఎస్ కళాశాల లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో లాజిస్టిక్స్ ట్రేడ్స్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన టి. నాగసాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న రంగాల్లో లాజిస్టిక్స్ ఒకటి అన్నారు. వ్యాపార వాణిజ్య రంగాల విస్తరణ అభివృద్ధి అంశాల్లో లాజిస్టిక్స్ ప్రధాన అంశంగా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లాజిస్టిక్స్ రంగంలో అవకాశాలు విస్తృతమవుతున్నాయన్నారు. ఈ రంగంపై విద్యార్థులు పట్టు సాధించడం ద్వారా మరింత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. లాజిస్టిక్స్‌పై కోర్సులను చేయడం ద్వారా అర్హతలను పెంపొందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ ఇన్‌చార్జి పి. మురళీధర్, కళాశాల అధ్యాపకులు బి. మనోహర్‌బాబు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 23 June 2019 https://epaper.andhrajyot

## లాజిస్టిక్స్‌లో ఉపాధి అవకాశాలు మెండు



వన్‌టౌన్, జూన్ 22 (ప్రభన్యూస్) : దేశ వ్యాపితంగా లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని నవత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ జనరల్ మేనేజర్ టీ. నాగసాయి అన్నారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాలలో లాజిస్టిక్స్ ఆధ్వర్యంలో లాజిస్టిక్స్ ట్రెండ్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగసాయి మాట్లాడుతూ భారతదేశంలోను లాజిస్టిక్స్ రంగాన్ని విస్తృతం చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయన్నారు. ఇటీవల కాలంలో అత్యధిక ఉపాధి అవకావాలను సృష్టిస్తున్న రంగాల్లో లాజిస్టిక్స్ ఒకటన్నారు. గతంలో లాజిస్టిక్స్‌పై సరైన శ్రద్ధ, దృష్టిపెట్టేవారు కాదన్నారు. కానీ నేడు లాజిస్టిక్స్ అంశానికి సంబంధించి అవసరాన్ని, ఆవశ్యకతను గుర్తించటం ద్వారా ఈ రంగంలో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవటం జరుగుతుం దన్నారు.ఈ రంగంలో విద్యార్ధులు పట్టు సాధించటం ద్వారా మరింత అవకాశాలను అందిపుచ్చుకోవటానికి అవకాశముంటుందన్నారు. లాజిస్టిక్స్ ద్వారా ప్రస్తుతం దేశంలో 60 లక్షల మంది ఉపాధి పొందుతు న్నారన్నారు. ఇంకా విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు అవస రమైన నైపుణ్యాలను, ఇతర అర్హతలను పెంపొం దించుకోవాలన్నారు. ఆటో మొబైల్ రంగానికి నగరం కేంద్రంగా ఉందన్నారు. అయితే ఈ రంగంలో నూతన సాంకేతికతను ఆహ్వానించటం ద్వారా మరింతగా మెరుగైన సేవలను ప్రవేశపెట్టటానికి అవకాశ ముంటుందన్నారు. ఈ రంగంలో ఉన్నటు వంటి అవకాశాలను తెలుసుకునేందుకు కళాశాలలో ఇటువంటి సదస్సు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. విభాగ ఇన్‌ఛార్జ్ పీ. మురళీధర్ మాట్లాడుతూ మారుతున్న మార్కెట్ అవసరాల నేపథ్యంలో లాజిస్టిక్స్ పాత్ర చాలా ముఖ్యమైంద న్నారు. ఆ క్రమంలో ప్రపంచ వ్యాపితంగా లాజిస్టిక్స్‌కు చాలా ముఖ్యమైన పాత్రను గుర్తించటమే కాకుండా దానిలోని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా పలు చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కోర్సులను రూపొందించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. మనోహర్‌బాబు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Sun, 23 June 2019 https://epaper.prabhanews.com/c/40690584

ఈనాడు epaper.eenadu.net

## లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న నాగసాయి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ టి. నాగసాయి అన్నారు. కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'లాజిస్టిక్స్ ట్రెండ్స్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల అత్యధిక ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న రంగాల్లో లాజిస్టిక్స్ ఒకటని అన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణ, అభివృద్ధి అంశాల్లో ప్రధానంగా మారిందని వివరించారు. ఆ విభాగం ఇన్‌ఛార్జి మురళీధర్ మాట్లాడుతూ మారుతున్న మార్కెట్ అవసరాల నేపథ్యంలో లాజిస్టిక్స్ పాత్ర కీలకంగా మారిందని అన్నారు. అధ్యాపకులు బి. మనోహరబాబు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

Date : 23/06/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 01

# లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

## నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ నాగసాయి



మాట్లాడుతున్న నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ నాగసాయి

ప్రజాశక్తి- భవానీపురం

లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు లభించనున్నాయని నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజర్ టి. నాగసాయి అన్నారు. వన్‌టౌన్‌లోని కాకరపర్తి భావనారాయణ కళాశాల లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'లాజిస్టిక్స్ ట్రెండ్స్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి. నాగసాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న రంగాల్లో లాజిస్టిక్స్ ఒకటన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణ, అభివృద్ధి అంశాల్లో లాజిస్టిక్స్ ప్రధానమైన అంశంగా మారిందన్నారు. ప్రపంచ వ్యాపితంగా లాజిస్టిక్స్ రంగంలో అవకాశాలు విస్తృతమవుతున్నాయన్నారు. తద్వారా యువతకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. గతంలో లాజిస్టిక్స్‌పై సరైన శ్రద్ధ, దృష్టి పెట్టేవారు కాదన్నారు. కానీ నేడు లాజిస్టిక్స్ అంశానికి సంబంధించి అవసరాన్ని, ఆవశ్యకతను గుర్తించటం ద్వారా ఈ రంగంలో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవటం జరుగుతుందన్నారు. ఈ రంగంపై విద్యార్థులు పట్టు సాధించటం ద్వారా మరింత అవకాశాలను అందిపుచ్చుకోవటానికి అవకాశముంటుందన్నారు. ఆ క్రమంలో లాజిస్టిక్స్‌పై కోర్సులను చేయటం ద్వారా అర్హతలను పెంపొందించుకోవటానికి అవకాశముందన్నారు. విబాగ ఇన్‌చార్జ్ పి. మురళీధర్ మాట్లాడుతూ మారుతున్న మార్కెట్ అవసరాల నేపథ్యంలో లాజిస్టిక్స్ పాత్ర చాలా ముఖ్యమైనదిగా మారిందన్నారు. ఆ క్రమంలో ప్రపంచ వ్యాపితంగా లాజిస్టిక్స్‌కు చాలా ముఖ్యమైన పాత్రను గుర్తించటమే గాకుండా దానిలోని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా పలు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కోర్సులను రూపొందించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. మనోహర్‌బాబు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Sun, 23 June 2019
epaper.prajasakti.com/c/40690486

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న నవత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ జీఎం నాగసాయి

వన్‌టౌన్: లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని నవత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ జనరల్ మేనేజర్ టి.నాగసాయి అన్నారు. కేబీఎన్ కళాశాల లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'లాజిస్టిక్స్ ట్రెండ్స్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. నాగసాయి మాట్లాడుతూ.. వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణ, అభివృద్ధి అంశాల్లో లాజిస్టిక్స్ ప్రధానమైన అంశంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా లాజిస్టిక్స్ రంగంలో అవకాశాలు విస్తృతమవుతున్నాయన్నారు. తద్వారా యువతకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. నేడు లాజిస్టిక్స్ అవసరాన్ని, అవశ్యకతను గుర్తించటం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవటం జరుగుతుందన్నారు. ఈ రంగంపై విద్యార్థులు పట్టు సాధించటం ద్వారా మరింత అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశముంటుందన్నారు. విభాగ ఇన్‌చార్జి పి.మురళీధర్ మాట్లాడుతూ.. మారుతున్న మార్కెట్ అవసరాల నేపథ్యంలో లాజిస్టిక్స్ పాత్ర ముఖ్యమైనదిగా మారిందన్నారు. ఆ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా లాజిస్టిక్స్‌లోని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కోర్సులను రూపొందించటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.మనోహర్‌బాబు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Sun, 23 June 2019
https://epaper.sakshi.com/c/40690534

# 'లాజిస్టిక్స్'లో ఉపాధి మెండు

విశాలాంధ్ర–విజయవాడ



(వన్‌టౌన్): లాజిస్టిక్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు లభించనున్నాయని నవత ట్రాన్స్ జనరల్ మేనేజర్ టీ.నాగసాయి అన్నారు. కాకపర్తి భావనారాయణ కళాశాల లాజిస్టిక్స్ విభాగం ఆ ధ్వర్యంలో 'లాజిస్టిక్స్ ట్రెండ్స్ ఇన్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్' అంశంపై సదస్సును శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన టీ.నాగసాయి మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్న రంగాల్లో లా జిస్టిక్స్ ఒకటన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల విస్తరణ అభివృద్ధి అంశాల్లో లాజిస్టిక్స్ ప్రధానమైన అంశంగా మారిందన్నారు. ప్రపంచ వ్యాపితంగా లాజిస్టిక్స్ రంగంలో అవకాశాలు విస్తృతమవుతున్నాయన్నారు. తద్వారా యువతకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. గతంలో లాజిస్టిక్స్‌పై సరైన శ్రద్ధ, దృష్టి పెట్టేవారు కాదన్నారు. కానీ నేడు లాజిస్టిక్స్ అంశానికి సంబంధించి అవసరాన్ని, అవశ్యకతను గుర్తించటం ద్వారా ఈ రంగంలో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవటం జరుగుతుందన్నారు. ఈ రంగంపై విద్యార్థులు పట్టు సాధించటం ద్వారా మరింత అవకాశాలను అందిపుచ్చుకోవటానికి అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు బీ.మనోహర్‌బాబు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**Visalaandhra**